# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం । 24 ఏప్రిల్ 2026 । ■ 10 పేజీలు




5

## కాళేశ్వరంపై సీఎం రేవంత్ అసత్య ప్రచారాలు

■ రైతులకు క్షమాపణ చెప్పాలి ■ జోగు రామన్న, అనిల్ జాదవ్ ■ బీఆర్ఎస్ ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రభుత్వం కుట్ర

■ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు



# ప్లాస్టిక్ నిషేధంపై ఉక్కుపాదమేది..?

- ■ ప్లాస్టిక్ కట్టడి ఎలా...?
- ■ విచ్చల విడిగా కవర్లు, ప్లాస్టిక్ వస్తువులు వినియోగం..
- ■ నియంత్రించడంలో మున్సిపాలిటీల నిర్లక్ష్యం
- ■ కవర్లు తిని మూగజీవాల మృత్యువాత
- ■ నిబంధనలు పాటించని వ్యాపారులు..
- ■ అధికారుల ఉదాసీనతే కారణమా?
- ■ గతంలో తనిఖీ అధికారులపై దాడుల సంఘటనలు

10

మంచిర్యాల నగరంతో పాటు జిల్లాలోని లక్షెట్టిపేట, క్యాతన్‌పల్లి, మందమర్రి, చెన్నూరు, బెల్లంపల్లి మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వినియోగం జరుగుతోంది. ప్లాస్టిక్ కవర్లు, వస్తువులను వ్యాపారులు విచ్చలవిడిగా విక్రయిస్తుండగా, వినియోగదారులు సైతం వాటిని విరివిగా వాడుతున్నారు. మంచిర్యాల నగర పాలక సంస్థ పరిధిలో ప్రతీ రోజు చెత్త సేకరణలో సగానికంటే ఎక్కువ ప్లాస్టిక్ వస్తువులే లభిస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించినా.. కొంత మంది వ్యాపారులు మాత్రం యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఇదంతా తెలిసినా సంబంధిత శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానలు వ్యక్తమవుతున్నాయి. ప్లాస్టిక్ ద్వారా అనేక ఆరోగ్యపరమైన సమస్యలు వస్తాయని ప్రజలకు తెలినప్పటికీ వాటినే వాడుతున్నారు.



### వేసవిలో గోదావరిలోకి..

## 'నీటి' ప్రవాహం

- ■ కడెం ప్రాజెక్టు గేట్లపై రైతుల్లో అయోమయం
- ■ ప్రాజెక్టు గేట్ల పరిశీలన, కాలువల మరమ్మతుల కోసమే నీటిని విడుదల చేస్తున్నామంటున్న అధికారులు
- ■ ఎండలు మండుతున్న వేళ, నీటి వృథాపై అన్నదాతల ప్రశ్న
- ■ యాసంగి పంటలకు ఇబ్బందులు కలగవా?
- ■ ప్రస్తుతం 682.7 అడుగుల వద్ద నీటిమట్టం
- ■ 500 నుంచి 600 క్యూసెక్కుల నీరు దిగువకు



10

నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు వద్ద ప్రస్తుతం వింత పరిస్థితి నెలకొంది. వేసవి కాలం కావడంతో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. ఇటువంటి సమయంలో ప్రాజెక్టు గేట్లను ఎత్తి, నీటిని గోదావరిలోకి విడుదల చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ చర్యపై అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, అధికారులు మాత్రం దీనిని 'నిర్వహణ'లో భాగంగానే సమర్థించుకుంటున్నారు. ప్రాజెక్టు గేట్ల పనితీరును పరిశీలించడం, రాబోయే వర్షాకాలం కోసం కాలువల మరమ్మతులు చేపట్టడం కోసమే నీటిని విడుదల చేయాల్సి వచ్చిందని అధికారులు చెబుతున్నారు.

### ఉపాధి పనుల్లో

## నాణ్యత పాటించాలి

- ■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- ■ పొన్నారిలో ఉపాధి పనుల తనిఖీ
- ■ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన కలెక్టర్





## రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ తనిఖీలు

**రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తొమ్మిది మంది బృందం**

- ■ కరీంనగర్ ఎస్పీ ఆదేశాలతో కార్యాలయంలో విజిలెన్స్ సోదాలు
- ■ విజిలెన్స్ తనిఖీల నేపథ్యంలో దుకాణాలు మూసివేసిన డాక్యుమెంట్ రైటర్లు

ఆదిలాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారుల మెరుపు దాడులు కలకలం రేపాయి. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం రంగంలోకి దిగడంతో, దస్త్రాల తనిఖీల భయంతో డాక్యుమెంట్ పట్టణంలోని రైటర్లు తమ దుకాణాలను మూసివేసి పరుగులు తీశారు.

### ఆకాశం వైపు

## ఆందోళనగా రైతుల చూపు

- ■ కొనుగోళ్లు మొదలుకాని వేళ.. అన్నదాత బెంబేలు!
- ■ మంచిర్యాల జిల్లాలో వాతావరణ మార్పులతో వణికిపోతున్న అన్నదాతలు
- ■ 1.22 లక్షల ఎకరాల్లో పంట దిగుబడి ■ కేంద్రాలు ఉన్నా కొనని దుస్థితి
- ■ మిల్లుల కేటాయింపులో జాప్యం ■ కొనుగోళ్లు ఎప్పుడంటూ వెదురుచూపులు

FARMERS LOSS DUE TO HEAVY RAIN

జిల్లాలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. పండించిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆరబోస్తున్నారు. మూడు రోజులుగా వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయి. సాయంత్రం పూట ఈదురుగాలులు, మబ్బులతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. అక్కడక్కడ చినుకులు పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం ఉండడంతో రైతులు ధాన్యాన్ని కుప్పలుగా పోసి కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారు. కోతలు కోసి 15 రోజులు అవుతున్నా ధాన్యం కొనుగోలు చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



4

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- నిర్మల్ జిల్లా డ్యాంగాపూర్ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' సంక్షేమ వారోత్సవాల నిర్వహణ
- విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని
- పాఠశాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి
- పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, విద్యార్థుల తాగునీటి సమస్య పరిష్కారానికి బోరు వేయిస్తామన్న కలెక్టర్
- ప్రభుత్వ విద్యా సంస్థల్లోని వసతులు, మెరుగైన బోధనపై ప్రశంసలు





**నిర్మల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం సంక్షేమ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్మల్ గ్రామీణ మండలం, డ్యాంగాపూర్ ప్రభుత్వ బాలుర ఆశ్రమం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల, పోషకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన కలెక్టర్ కు అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ముందుగా పాఠశాలలోని సరస్వతి అమ్మవారి విగ్రహానికి కలెక్టర్, అధికారులు, పోషకులు కలిసి పూజలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారోత్స వాలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. పోషకులు, తల్లిదండ్రుల సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఈ సమావేశాల వల్లనే పాఠశాల ప్రగతి ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థుల ప్రగతి వివరాలు కూడా ఈ సమావేశాల వల్ల తల్లిదండ్రులకు తెలుస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలవడం వల్ల పాఠశాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఆస్కారం ఉంటుందన్నారు. విద్యార్థులు అందరూ సెలవులు ముగియగానే సమయానికి పాఠశాలకు రావాలని అన్నారు. తల్లిదండ్రులు ఈ విషయంలో చొరవ చూపాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రహరీ గోడ సమస్య తొలగిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల నీటి సౌకర్యానికై బోరు వేస్తామని చెప్పారు. ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు అన్ని నైపుణ్యాలు, అర్హతలు ఉన్న ఉపాధ్యాయులతో విద్యాబోధన అందించబడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని వివరించారు. కామన్ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న పిల్లలందరూ చదువులు, ఆటల్లో అద్భుత ప్రతిభ చాటుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థులకు వార్షిక ప్రగతి నివేదికలు అందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన, క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి, బహుమతులు, జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ అంబాజీ, డీఈవో భోజన్న, సిపిఓ జీవరత్నం, తహసిల్దార్ ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు శైలజ, గ్రామసర్పంచ్, ఉప సర్పంచ్‌లు నవీన్, హరీష్, ఇతర అధికారులు, విద్యార్థుల పోషకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- తాంసి మండలం బండల్ నాగాపూర్‌లో జరిగిన పేరెంట్స్-టీచర్స్ సమావేశానికి హాజరైన కలెక్టర్
- ప్రతిభ చూపిన విద్యార్థినులను, వారి తల్లిదండ్రులను అభినందించి సన్మానించిన కలెక్టర్



**తాంసి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
వెనుకబడిన తరగతుల బాలికలకు నాణ్యమైన విద్యను అందించి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం 99 రోజుల 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' సంక్షేమ వారోత్సవాలలో భాగంగా, తాంసి మండలం బండల్ నాగాపూర్ గ్రామంలోని మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ సంక్షేమ నివాస పాఠశాల /జూనియర్ కళాశాల (బాలికలు)లో పేరెంట్స్ టీచర్స్ సమావేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాలికలకు నాణ్యమైన విద్యను అందించి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, వారికీ అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. కార్పొరేట్ స్థాయి విద్యతో పాటు ఉచిత వసతి, పౌష్టికాహారం అందించడంతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం తరగతుల వారిగా పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు, పాఠశాలకు అత్యధిక హాజరు శాతం ఉన్న విద్యార్థినులను, వారి తల్లిదండ్రులను కలెక్టర్ శాలువాలు కప్పి, ప్రశంసా పత్రాలను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అసుమతి, తహసీల్దార్ లక్ష్మి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహర్షి
# భగీరథ జయంతి వేడుకలు

**నిర్మల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గురువారం, భగీరథ మహర్షి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా పలువురు అధికారులు, నాయకులు భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ, మహర్షి భగీరథ మహర్షి గొప్పతనం, విశేషాలను వివరించారు. జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎల్డిఎం రామ్ గోపాల్, పలువురు సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**జన్నారం, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం):**
జన్నారం మండలంలోని దేవునిగూడ రైతు వేదిక వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ రామటెంకి రాజేష్, జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గశే లక్ష్మీనారాయణ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు ఎవరూ దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ధాన్యాన్ని ఈ కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మోహన్ రెడ్డి, ఐకేపీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి





- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- తాంసి మండలం పొన్నారిలో ఉపాధి పనుల తనిఖీ
- కూలీలతో ముఖాముఖి.. ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

**తాంసి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం తాంసి మండలం పొన్నారి గ్రామ శివారులో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పూడికతీత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మస్టర్ రోల్స్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తుల కల్పన జరగాలని, పనుల నిర్వహణలో ఎక్కడా రాజీ పడకూడదని ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కూలీలు చేసిన పనికి తగిన వేతనం అందేలా కొలతలు ఖచ్చితంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎండ తీవ్రత పెరుగుతున్నందున కూలీలు అస్వస్థతకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి పని ప్రదేశంలోనూ నీడ సౌకర్యం, మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. పనుల పరిశీలనలో భాగంగా కూలీలతో ముఖాముఖి మాట్లాడుతూ, పని ప్రదేశంలో మీకు కావాల్సిన సౌకర్యాలు అందుతున్నాయా? సకాలంలో వేతనాలు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ స్వయంగా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్, మోహన్ రెడ్డి, తహశీల్దార్ లక్ష్మీ, సర్పంచ్ భీమన్న, ఏపీఓ విజయ పాల్గొన్నారు



## భూభారతి దరఖాస్తుల పరిష్కారం
# పకడ్బందీగా చేపట్టాలి





- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- భూభారతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశం
- బెల్లంపల్లి, కన్నెపల్లి, నెన్నెల, తాండూర్ మండల కార్యాలయాల్లో రికార్డుల తనిఖీ
- కన్నెపల్లి కస్తూర్బా పాఠశాల నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచన

**బెల్లంపల్లి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)** వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో ప్రజలు అందించిన దరఖాస్తుల పరిష్కారం ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి భూ భారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల భూ సమస్యలపై అర్జీదారులు అందించిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం దిశగా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని తెలిపారు. కన్నెపల్లి మండల కేంద్రంలోని కన్నెపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్, కన్నెపల్లి మండల తహసిల్దార్ రామచందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ, కార్యాలయ పరిధిలో జరిగిన రిజిస్ట్రేషన్ల రికార్డులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ప్రహరీ గోడ, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో మూత్రశాలలో నిర్మాణ పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేసే దిశగా చేపడుతున్న చర్యలలో భాగంగా జిల్లాలోని పాఠశాలలలో మంజూరైన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నెన్నెల, తాండూర్ మండలాల తహసిల్దార్ల కార్యాలయాలను సందర్శించి ఆయా మండలాల తహసిల్దార్లు శ్రీనివాస్, జ్యోత్స్న లతో భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పరిశీలించి పరిష్కార ప్రక్రియ ప్రభుత్వా నబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. వివిధ పనుల నిమిత్తం ఆయా కార్యాలయాలకు వచ్చిన ప్రజలతో మాట్లాడి వారు వచ్చిన కారణాలను తెలుసుకొని దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణన ద్వారా జనగణన వేగవంతం



**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)** జనగణన- 2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జన గణనను రెండు విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన, రెండవ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన, స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగుతుందని, ఇందు కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులు, గణన అధికారులు, యువత, స్వయం సహాయక సంఘాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు స్వీయ గణన పోర్టల్ అందుబాటులో ఉంటుందని, జిల్లాస్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్యచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు ఆన్ లైన్‌లో https://sc.census.gov.in వెబ్ సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని, జనగణలో భాగంగా అధికారులు ఇంటికి వచ్చినప్పుడు స్వీయ గణన ఐ.డి. అందించవచ్చని తెలిపారు. జనగణన కొరకు అధికారులు వచ్చిన సమయంలో ప్రజలు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు. దినపత్రికలు, లోకల్ కేబుల్ చానళ్లు, వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా, కార్యాలయాలను ప్రదర్శన ద్వారా ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.



## పిడుగుపాటుకు దగ్ధమైన
# 2ఎకరాల మొక్కజొన్న పంట

**కన్నీరు మున్నీరైన కౌలు రైతు సాగర్**
**దండేపల్లి మండలం కొండాపూర్‌లో**
**ప్రకృతి వైపరీత్యంతో విషాదం**
**చేతికొచ్చిన పంట కళ్లముందే బూడిదైందంటూ రైతు ఆవేదన**
**నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నపం**

**దండేపల్లి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం):** దండేపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో గురువారం ప్రకృతి ప్రకోపించింది. అకస్మాత్తుగా సంభవించిన పిడుగుపాటు ఒక కౌలు రైతు కష్టాన్ని బూడిద చేసింది. కొండాపూర్ గ్రామానికి చెందిన కమ్మల సాగర్ అనే కౌలు రైతు, తనకున్న పొలంతో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకుని రెండు ఎకరాల్లో ఎంతో శ్రమించి మొక్కజొన్న పంటను సాగు చేశాడు. పంట చేతికి వచ్చే సమయానికి కళ్లముందే ఇలాంటి దురదృష్టకర సంఘటన జరగడంతో రైతు సాగర్ కన్నీరు మున్నీరయ్యాడు. సాగు కోసం చేసిన పెట్టుబడి, నెలల తరబడి చేసిన కష్టం క్షణాల్లోనే పిడుగు రూపంలో కాలి బూడిద కావడంతో ఆయన తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఆస్తి నష్టంతో పాటు, కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలనే ఆందోళనలో రైతు ఉన్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ ఇప్ప సురేందర్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పంటను పరిశీలించారు. రైతు కష్టాన్ని చూసి ఆయన చలించిపోయారు. ప్రకృతి వైపరీత్యం వల్ల జరిగిన ఈ భారీ నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన రైతుకు భరోసా ఇచ్చారు. కష్టకాలంలో ఉన్న రైతును ప్రభుత్వం మానవీయ కోణంలో ఆదుకోవాలని, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి, రైతుకు తక్షణమే నష్టపరిహారం అందజేయాలని స్థానికులు కోరుతున్నారు.

# నిరంతర కృషికి భగీరథుడే నిదర్శనం



- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- కలెక్టరేట్‌లో ఘనంగా భగీరథ మహర్షి జయంతి
- అంకితభావంతో పనిచేస్తే అసాధ్యమైనది సుసాధ్యమని కలెక్టర్ ఉద్ఘాటన
- మహనీయుల చరిత్రను భావితరాలకు అందించేలా ప్రభుత్వ వేడుకలు

**మంచిర్యాల, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)** నిరంతర ప్రయత్నం, అంకితభావం ఉంటే అసాధ్యమైన పనిని సాధించవచ్చు అని చూపిన మహనీయుడు భగీరథుడు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కష్టతరమైన పనిని సాధించడానికి భగీరథ మహర్షిని స్ఫూర్తిగా చూపిస్తామని, తరాలు మారిన భగీరథుడు సాధించిన విజయాన్ని స్మరిస్తూ ఉంటామని తెలిపారు. తలపెట్టిన పనిని పూర్తి చేసే వరకు ఎంత కాలమైనా అంకితభావంతో ప్రయత్నించాలని, భగీరథుడు ఆచరించి చూపారని తెలిపారు. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడంలో భాగంగా ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎండాకాలంలో కూల్ కూల్

**నిర్మల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. పెరిగిన నేపథ్యంలో ఎండల నుంచి ఉపశమనం ఇచ్చేందుకు తాటి ముంజలు మార్కెట్లోకి రావడంతో భలే గిరాకీ ఏర్పడుతుంది. జిల్లాలోని సారంగాపూర్ కడెంపెద్దూర్ దస్తురాబాద్ మామడ దగ్గర ప్రాంతాల నుంచి తాటి ముంజలను తీసుకొచ్చి నిర్మల్ విక్రయిస్తున్నారు. ఎండా కాలంలో చల్లదనాన్ని ఇస్తూ ఆరోగ్యానికి ఉపయోగపడే ముంజలు వంద రూపాయలకు 10 అయినప్పటికీ ప్రజలు ఆరోగ్యం కోసం కొనుగోలు చేస్తున్నారు.

## పిల్లలను అప్రమత్తంగా గమనించాలని ఎస్పై సూచన

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
కొమరంభీం జిల్లా ఆసిఫాబాద్‌లో వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలను చెరువులు, వాగులు, బావులు, కుంటల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు నిత్యం అప్రమత్తంగా గమనిస్తూ ఉండాలని రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ సూచించారు. అత్యధిక ఎండల దృష్ట్యా పిల్లలను ఇంట్లోనే ఉంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పెద్దలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ఆయన కోరారు. ఈ సూచనలు 2026 ఏప్రిల్ 23న వెలువడ్డాయి.




## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
ధర్మపురి ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న లక్షెట్టిపేటకు చెందిన ఈసారపు ప్రణీత్ అనే యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. రాయపట్నం నుంచి ధర్మపురికి కాలినడక వస్తుండగా పెట్రోల్ బంకు వద్ద అనుమానాస్పదంగా కనిపించిన అతడి వద్ద 60 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ఎస్సై మహేష్ వివరాలు తెలిపారు.

## వ్యాపారం కలిసి రాక ఆత్మహత్య

**జైపూర్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
భీమారం మండల కేంద్రానికి చెందిన 50 ఏళ్ల పోటు తిరుపతిరెడ్డి, వ్యాపారంలో నష్టాలు, అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై మామిడి తోటలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు. తిరుపతిరెడ్డి వ్యవసాయంతో పాటు ఎరువుల దుకాణం కూడా నడిపేవాడు. వ్యాపారం సరిగా జరగకపోవడంతో అప్పులు ఎలా తీర్చాలనే తీవ్ర మనోవేదనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని నేరడిగొండలో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆరెపల్లికి చెందిన జ్యోతిరామ్ తన కూతురిని బైక్‌పై స్వగ్రామానికి తీసుకెళ్తుండగా, రోల్ మామడ జాతీయ రహదారి వద్ద కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో జ్యోతిరామ్ మార్గమధ్యంలో మృతి చెందగా, అతని కూతురు నిర్మల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు.

# అక్రమార్కుల చెరలో నస్పూర్ ఊర చెరువు

- అడ్డుకోలేని అధికారుల నిర్లక్ష్యం
- ఎఫ్‌టీఎల్ దాటి కొనసాగుతున్న కబ్జాలు..
- మట్టితో పూడుతున్న చెరువు
- అధికారుల నిర్లక్ష్యంపై మత్స్యకారుల ఆగ్రహం
- తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసిన మత్స్యకారులు



**మంచిర్యాల, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం):**
మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ ఊర చెరువు అక్రమార్కుల కబ్జాలో చిక్కుకుంది. అధికారిక అండదండలు, అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుని అక్రమార్కులు చెరువును దర్జాగా ఆక్రమిస్తున్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిని సైతం లెక్కచేయకుండా, రోజురోజుకూ మట్టిని నింపుతూ చెరువును కుంచించుకుపోయేలా చేస్తున్నారు. ఈ ఆక్రమణల వెనుక కొందరు స్థానిక నాయకులు, అధికారుల హస్తం ఉందని స్థానికులు, మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. చెరువును ఆక్రమించి ప్లాట్లుగా మార్చి విక్రయిస్తుంటే, ఇటు ఇరిగేషన్, అటు రెవెన్యూ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదని, అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారని మత్స్యకారులు మండిపడుతున్నారు. చెరువును కాపాడాలని కోరుతూ బుధవారం నస్పూర్ ఫ్లడ్ కాలనీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు నస్పూర్ తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి, చెరువు ఆక్రమణను అడ్డుకుని, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చెరువు మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న నేపథ్యంలో, అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# ఆకాశం వైపు ఆందోళనగా రైతుల చూపు



- కొనుగోళ్లు మొదలుకాని వేళ.. అన్నదాత బెంబేలు!
- మంచిర్యాల జిల్లాలో వాతావరణ మార్పులతో వణికిపోతున్న అన్నదాతలు
- 1.22 లక్షల ఎకరాల్లో పంట దిగుబడి.. కేంద్రాలు ఉన్నా కొనని దుస్థితి
- మిల్లుల కేటాయింపులో జాప్యం.. కొనుగోళ్లు ఎప్పుడంటూ రైతుల ఎదురుచూపులు

**మంచిర్యాల, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. పండించిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆరబోస్తున్నారు. మూడురోజులుగా వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయి. సాయంత్రం పూట ఈదురుగాలులు, మబ్బులతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. అక్కడక్కడ చినుకులు పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం ఉండడంతో చాలా మంది రైతులు ధాన్యాన్ని కుప్పలుగా పోసి కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారు. కోతలు కోసి 15 రోజులు అవుతున్నా ధాన్యం కొనుగోలు చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ రబీ సీజనలో మంచిర్యాల జిల్లాలో 1.22 లక్షల ఎకరాల్లో రైతులు వరి? సాగు చేశారు. ఏప్రిల్ మొదటి వారం నుంచే కోతలు ప్రారంభించారు. కోసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ఆరబెడుతున్నారు. కొందరు రైతులు ధాన్యం ఆరడంతో కుప్పలు చేసి కొనుగోలు కోసం ఎదురు చూస్తున్నారు. జిల్లాలో 1.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనాలు వేశారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వం 323 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేసింది. ఇందులో 20 శాతం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు కానీ కొనుగోలు



చేయడం లేదు. ఈ విషయంపై రైతులు నిర్వాహకులను అడిగితే అన్ని ఏర్పాట్లు ఉన్నాయి కానీ కొనుగోలు చేసిన ధాన్యం ఏ మిల్లుకు తరలించాలనేది పై అధికారుల నుంచి ఆదేశాలు ఇంకా రాలేదని చెబుతున్నారు. వాతావరణ మార్పులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మబ్బులతో ఆరబోసిన ధాన్యాన్ని సాయంత్రం కుప్పలు చేయడం మరుసటి రోజు తిరిగి ఆరబోయడంతో కూలీల ఖర్చు, శ్రమ వృథా అవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం త్వరగా ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.



# అడవిలో క్రమశిక్షణ

**వరుస కట్టి నీరు తాగుతున్న జంతువులు**
**వైరల్ అవుతున్న కెమెరా ట్రాప్ దృశ్యాలు**
**జన్నారం అటవీ రేంజ్‌లో అద్భుతమైన దృశ్యం**
**అర్ధరాత్రి సోలార్ బోరు వద్ద ఒకదాని వెనుక ఒకటిగా క్యూ కట్టిన వన్యప్రాణులు**
**అడవుల్లో నీటి సంరక్షణ చర్యలకు దర్పణం పడుతున్న కెమెరా ట్రాప్ ఫుటేజీ**

**జన్నారం, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం):**
మనుషులకే కాదు.. జంతువులకు కూడా క్రమశిక్షణ ఉంటుందనడానికి మంచిర్యాల జిల్లా జన్నారం అటవీ ప్రాంతం సాక్ష్యంగా నిలుస్తోంది. జన్నారం మండలం తాళ్ళపేట అటవీ రేంజ్‌లోని తానిమడుగు బీట్‌లో ఏర్పాటు చేసిన సోలార్ బోరు వద్ద వన్యప్రాణులు ప్రదర్శించిన క్రమశిక్షణ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ నెల 22న తెల్లవారుజామున 1:45 గంటల సమయంలో అక్కడ ఏర్పాటు చేసిన కెమెరా ట్రాప్‌లో రికార్డైన దృశ్యాలు విస్మయానికి గురిచేస్తున్నాయి. అడవి జంతువులు ఎటువంటి తోపులాటలు లేకుండా, ప్రశాంతంగా ఒకదాని తర్వాత ఒకటి వరుసగా వచ్చి నీరు తాగడం వాటి సహజ ప్రవర్తనకు నిదర్శనంగా నిలిచింది. ప్రకృతి సిద్ధంగా జంతువుల్లో ఉండే ఈ క్రమశిక్షణను చూసి నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ అధికారులు వన్యప్రాణుల సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు, అడవుల్లో నీటి వనరులను సమృద్ధిగా అందుబాటులో ఉంచడం వల్లే ఇటువంటి సుందర దృశ్యాలు సాధ్యమవుతున్నాయని పర్యావరణవేత్తలు ప్రశంసిస్తున్నారు. అడవిలో వన్యప్రాణుల మనుగడకు ఇస్తున్న ప్రాధాన్యత సత్ఫలితాలను ఇస్తోందని అభిప్రాయపడుతున్నారు.



# కాళేశ్వరంపై సీఎం రేవంత్ అసత్య ప్రచారాలు




- రైతులకు క్షమాపణ చెప్పాలి
- జోగు రామన్న, అనిల్ జాదవ్ డిమాండ్
- బీఆర్ఎస్ ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రభుత్వం కుట్ర
- మాజీ మంత్రి జోగు రామన్న ఆగ్రహం
- పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు
- ఎస్ఎల్‌బీసీ సొరంగం ఘటనకు సీఎం, ఇరిగేషన్ మంత్రే బాధ్యులు : ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం):**
కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారాలు చేస్తూ, ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో వారు మీడియా సమావేశం నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టులోని రెండు పిల్లర్లు కుంగిపోవడాన్ని సాకుగా చూపి ప్రభుత్వం రాజకీయ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రాజెక్టు ప్రాధాన్యతను తగ్గించేలా వ్యవహరించి, రైతులకు నీరు అందకుండా అడ్డంకులు సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యమని విమర్శించారు. కాళేశ్వరం గొప్పతనం అర్థం చేసుకోవడానికి సీఎంకు రెండేళ్లు పట్టిందని, ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వీరిద్దరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే, రైతు భరోసా అమలు చేయకుండా రైతులను ప్రభుత్వం ఘోరంగా మోసం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో సాగునీటి ప్రాజెక్టులు కుంటుపడ్డాయని, గత ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయతో చెరువులను పునరుద్ధరించి పచ్చని పంటలకు బాటలు వేశామని గుర్తు చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కేఎం శ్రీకాంత్, అజరు, కేదరేశ్వర్ రెడ్డి, మొట్టె కిరణ్ కుమార్, రాథోడ్ సజన్, దాసరి రమేష్, ప్రకాష్, అభిరామ్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



## రెండో రోజు ఆర్టీసీ
# కార్మికుల నిరసన

**నిర్మల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె గురువారం నాటికి రెండు రోజులకు చేరుకుంది. నిర్మల్ భైంసా డిపో కార్యాలయం ఎదుట ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ నేతలు కార్మికులు ధర్నా నిర్వహించారు. తమ న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు నినాదాలు చేశారు. డిమాండ్ పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని వారు వెల్లడించారు. ఇదిలా ఉండగా రెండో రోజు నిర్మల్ భైంసా డిపో పరిధిలోని అద్దె బస్సులను ప్రధాన రూపంలో పార్టీ అధికారులు తాత్కాలిక సిబ్బందితో నడిపించారు. బస్ డిపో వద్ద సిఐ సమ్మయ్య ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నిర్మల్ బస్టాండ్‌లో గురువారం సాయంత్రం బస్సుల కోసం ప్రయాణికులు నానా ఇబ్బందులు పడ్డారు. ఉదయం పూట బస్సులు నడవడంతో నిర్మల్కు వచ్చిన ప్రజలకు సాయంత్రం బస్సులు లేకపోవడంతో వచ్చిన బస్సుల కోసం పోటీపడుతూ మహిళలు పురుషులు ఏకపడ్డారు. కొన్ని రూట్లో బస్సులు లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించారు.

# నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

**క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలి: కలెక్టర్ కె. హరిత**
**వానాకాలం నేపథ్యంలో విత్తన గోదాములు, దుకాణాలపై నిఘా పెంచాలని ఆదేశం.**
**ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా పనులు జరగాలి.**
**మే 11 నుండి జనగణన-2027: ప్రజలు వాస్తవ వివరాలతో సహకరించాలని విజ్ఞప్తి.**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం):**
జిల్లాలో వానాకాలం సాగుకు సన్నద్ధమవుతున్న తరుణంలో, నకిలీ మరియు నిషేధిత విత్తనాల విక్రయాలపై జిల్లా కలెక్టర్ కె. హరిత తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులను మోసం చేసే నకిలీ విత్తనాల రవాణాను ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆర్డీవో లోకేశ్వర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, డీఎస్పీ మసీనొద్దీన్‌లతో కలిసి తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే వానాకాలం నేపథ్యంలో విత్తన దుకాణాలు, గోదాముల్లో అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టాలని, నిబంధనలు ఉల్లంఘించే డీలర్లపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సరిహద్దుల్లోని చెక్ పోస్టుల వద్ద నిఘా పెంచి, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల రవాణాను పకడ్బందీగా తనిఖీ చేయాలన్నారు. నకిలీ విత్తనాల నియంత్రణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే లైసెన్సులను రద్దు చేయాలని స్పష్టం చేశారు.

**ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం...**
ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై కూడా కలెక్టర్ అధికారులను అప్రమత్తం చేశారు. ఇసుక తవ్వకం, రవాణా ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా సాగాలని ఆమె ఆదేశించారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, నిబంధనలు అతిక్రమించిన వాహనాలను సీజ్ చేయాలని అధికారులకు సూచించారు.

**జనగణన-2027లో ప్రజలు సహకరించాలి..**
జిల్లాలో చేపట్టనున్న జనగణన కార్యక్రమంపై కలెక్టర్ అవగాహన కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఈ గణనలో భాగంగా, మే 11 నుంచి జూన్ 9 వరకు ఇంటింటి గణన (ఇండ్ల గణన) చేపడతామని వెల్లడించారు. ఈ నెల 26 నుంచి మే 10 వరకు వెబ్‌సైట్ ద్వారా స్వీయ గణన చేసుకునే అవకాశం ఉందని, అధికారులు ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడీని అందించి వివరాలను నమోదు చేయవచ్చని తెలిపారు. అధికారులు అడిగినప్పుడు ప్రజలందరూ వాస్తవ సమాచారాన్ని అందించి, గణన కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.




## మంచిర్యాలలో కొనసాగుతున్న
# ఆర్టీసీ కార్మికుల సమ్మె

**రెండో రోజూ డిపోలకే పరిమితమైన బస్సులు**
**రెండో రోజుకు చేరిన ఆర్టీసీ జేఏసీ సమ్మె**
**బస్టాండ్లలో నిలిచిన బస్సులు**
**ప్రత్యామ్నాయంగా ప్రైవేటు సిబ్బందితో 61 బస్సుల నడుపుతున్న యాజమాన్యం**
**నిరసన ర్యాలీ చేపట్టిన కార్మికులు**
**సమస్యలు తీరేవరకు పోరాటం తప్పదన్న జేఏసీ నాయకులు**
**బస్సులు లేక ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు**
**పోలీసుల బందోబస్తు మధ్య రవాణా**

**మంచిర్యాల, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె గురువారం రెండో రోజు కొనసాగింది. ఆర్టీసీ ఉద్యోగులు బస్ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ చైర్మన బొట్టు లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంచిర్యాలలోని ఆర్టీసీ డిపో నుంచి ఐబీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఆర్టీసీ కార్మికులు విధులకు దూరంగా ఉండడంతో బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. మరో వైపు ప్రయాణికులు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు డ్రైవర్లు, కండక్టర్లతో స్థానికంగా 61 బస్సులను కేటాయించి నడిపిస్తున్నారు. పోలీసుల బందోబస్తు మధ్య బస్సులు నడుస్తున్నాయి. ఈ సందర్భంగా ఆర్టీసీ జేఏసీ చైర్మన బొట్టు లక్ష్మణ్, తోట సత్తయ్య మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల ప్రధాన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. 2021 నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, పీఆర్‌సీని ప్రకటించాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు.

# విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అండ




- ఐదుగురికి నియామక పత్రాలు అందజేసిన ఎస్పీ నితికా పంత్
- ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో కారుణ్య నియామకాల పత్రాల అందజేత
- సిబ్బందిని కోల్పోయిన కుటుంబాల ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వ చొరవ
- జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు ఎంపికైన ఐదుగురు అభ్యర్థులు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం):**
విధి నిర్వహణలో భాగంగా ప్రాణత్యాగం చేసిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ నితికా పంత్ స్పష్టం చేశారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో, కారుణ్య నియామకాల కింద ఎంపికైన ఐదుగురు అభ్యర్థులకు ఆమె జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కుటుంబానికి ఆధారమైన వ్యక్తిని కోల్పోయిన తర్వాత, ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఎదుర్కొనే ఇబ్బందులను తొలగించడమే కారుణ్య నియామకాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో ఆ కుటుంబాలకు భరోసా కలుగుతుందని, పోలీస్ శాఖలో బాధ్యతాయుతమైన పనులను సక్రమంగా నిర్వహించాలని కొత్తగా చేరిన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఖలిముద్దీన్, పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మున్నం విజయ శంకర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది మరియు నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పూర్తి చేయాలి

- సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు
- శ్రీరాంపూర్ ఏరియాలోని ఇందారం (ఐకే ఓసీ) గనిలో క్షేత్రస్థాయి పరిశీలన.
- రోజుకు 1200 టన్నుల బొగ్గు, 5 వేల టన్నుల ఓబీ తొలగింపు లక్ష్యంగా పనిచేయాలి
- వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం



మంచిర్యాల, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం): సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ (ఓబీ) తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. నూతన ఆర్థిక సంవత్సరంలో సంస్థ నిర్ణయించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సాధించడమే ధ్యేయంగా ఆయన గురువారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఇందారం ఉపరితల (ఐకే ఓసీ) గనిని సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా డైరెక్టర్ ఐకే ఓసీలోని క్వారీ, పని ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గనిలో జరుగుతున్న ఓబీ తొలగింపు, బొగ్గు ఉత్పత్తి, యంత్రాల పనితీరు, భద్రతా ప్రమాణాలు మరియు ఇతర కార్యాచరణ అంశాలను స్వయంగా పర్యవేక్షించారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని పెంపొందించడంపై అధికారులకు పలు సూచనలు చేశారు. సమీక్షా సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఇకపై ప్రతి రోజు 1200 టన్నుల బొగ్గు ఉత్పత్తి, 5 వేల టన్నుల ఓబీ తొలగింపు జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఐకే ఓసీకి నిర్దేశించిన టార్గెట్‌ను సకాలంలో చేరుకునేలా రోజువారీ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని కోరారు. వినియోగదారులకు సకాలంలో బొగ్గు పంపిణీ జరగాలని, రానున్న రెండు మూడు నెలల్లో ఏరియా వ్యాప్తంగా ఉత్పత్తి పెరగనున్న నేపథ్యంలో దానికి అనుగుణంగా అడ్మిటెన్స్, డిస్పాచ్ ప్రక్రియలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఇంచార్జ్ జీఎం రాజేందర్, బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం వీరభద్రం, ఐకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవీ రెడ్డి, మేనేజర్ శంకర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రామకృష్ణ, రక్షణ అధికారి మహేష్, ఆఫ్ లోడింగ్ ఇంచార్జ్ రామానాయుడు, సర్వేయర్ రామ్మోహన్, అధికారులు పాల్గొన్నారు.



## ఆసిఫాబాద్‌లో కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో బస్సుల రాకపోకలు**
**రెండో రోజుకు చేరిన కార్మికుల నిరసన**
**అంబేద్కర్ విగ్రహం వద్ద తమ డిమాండ్ల కోసం ఆందోళనలు**
**జిల్లా కేంద్రంతో పాటు కాగజ్‌నగర్‌లో భారీ పోలీసు బందోబస్తు మధ్య బస్సుల నిర్వహణ**
**తాత్కాలిక సిబ్బందితో 45 బస్సులను నడుపుతున్న యాజమాన్యం**
**వివరాలు వెల్లడించిన డిపో మేనేజర్.**
**నిరసన టెంట్ తొలగింపుపై కార్మికుల అసహనం**
**సమ్మె విరమించాలని కార్మికులను కోరిన డీసీసీ అధ్యక్షురాలు సుగుణ**

ఆసిఫాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం) ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట తమ డిమాండ్లు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోక పోవడం సరికాదని చెప్పారు. ఇప్పటికైనా ప్రజాప్రభుత్వం స్పందించి న్యాయ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఉపేందర్, అశోక్, మంజుల, జ్యోతి, దివాకర్, నరేష్, ప్రవీణ్, మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండు పోలీసు బందోబస్తు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐ బాలాజీ వరప్రసాద్, కాగజ్ నగర్ పట్టణంలో సీఐ సత్యనారాయణల ఆధ్వర్యంలో బందోబస్తు కొనసాగుతోంది. ఎంవీఐ మోహన్, డిపో మేనేజర్ రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో డ్రైవర్ల నియామకంతో పాటు బస్సులను నియమిత రూట్లలో పంపిస్తున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ సమ్మె రెండో రోజు డిపో పరిధిలో మొత్తం 45 బస్సులు నడిపిస్తున్నట్లు తెలిపారు. దీనిలో 26 బస్సులు అద్దె కాగా, 19 ఆర్టీసీ బస్సులు ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు 22 మంది కండక్టర్లను, 19 మంది డ్రైవర్లను డిపో పరిధిలో తాత్కాలికంగా నియమించినట్లు తెలిపారు. ఆదిలాబాద్, మంచిర్యాల, కాగజ్‌నగర్ రూట్లలో ప్రస్తుతానికి బస్సులను పంపిస్తున్నామని మహారాష్ట్ర వైపు కేవలం వాంకిడి వరకు మాత్రమే పంపిస్తున్నట్లు తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో బస్సులు నడిపించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదుట కార్మికులు వేసుకున్న నిరసన టెంటు పోలీసులు తీసి వేయడంపై వారు అసహనం వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం నిరసన తెలిపే హక్కు తమకు ఉందని పోలీసులు ఇలా చేయడం సరైంది కాదన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో డీసీసీ అధ్యక్షురాలు సుగుణ డిపోను సందర్శించి కార్మికులతో మాట్లాడారు. సమ్మె విరమించి విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ జేఏసీ 32 డిమాండ్లతో ఇప్పటికే 29 డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించిందని చెప్పారు. మిగిలిన డిమాండ్లపై కూడా చర్చలు సానుకూలంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా 'గ్రాడ్యుయేషన్ డే'

**ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్య: ప్రధానోపాధ్యాయులు తిరుపతి**
**ఉత్సాహంగా సాగిన విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలు, అందజేసిన ప్రగతి పత్రాలు**



జన్నారం, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం): జన్నారం మండలంలోని తబలాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని 6 నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దుంపల తిరుపతి మాట్లాడుతూ.. సాధారణంగా విశ్వవిద్యాలయాల్లో మాత్రమే నిర్వహించే గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని తమ పాఠశాలలో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల్లో ఉన్నత చదువుల పట్ల ఆసక్తిని, స్ఫూర్తిని నింపడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలల్లో వేలకు వేలు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ బడుల్లోనే ఉత్తమ ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన చదువు అందుతోందని ఆయన స్పష్టం చేశారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యార్థులు పట్టా స్వీకరిస్తున్నప్పుడు వారిలో కనిపించిన ధైర్యం, ఉన్నత లక్ష్యాల పట్ల ఉత్సాహం తల్లిదండ్రులకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. అనంతరం విద్యార్థులకు వార్షిక ప్రగతి పత్రాలను అందజేశారు. వేసవి సెలవుల సమయంలో విద్యార్థులు పాటించాల్సిన జాగ్రత్తలను ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, గోపాల్, రామారావు, శ్రీనివాస్, శరిష్మాతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పెట్రోల్, డీజిల్ కోసం బంకుల వద్ద జనం పరుగులు

**సోషల్ మీడియా పుకార్లతో**
**భైంసా డివిజన్‌లో గందరగోళం**
**పెట్రోల్, డీజిల్ కొరత అంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన ప్రచారం.**
**భైంసా, కుంటాల, లోకేశ్వరం, కుభీర్, తానూర్ మండలాల్లో బారులు తీరిన వాహనదారులు**
**కొన్ని బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు..**
**ఎక్కడ దొరికితే అక్కడ నింపుకున్న ప్రజలు**

ముథోల్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం): భైంసా డివిజన్‌లో గురువారం తీవ్ర గందరగోళం నెలకొంది. పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడనుందంటూ సామాజిక మాధ్యమాల్లో (సోషల్ మీడియా) జరిగిన ప్రచారం వాహనదారులను కంగారు పెట్టించింది. ఈ పుకార్లను నమ్మిన ప్రజలు, ఇంధనం కోసం పెట్రోల్ బంకుల వద్దకు ఒక్కసారిగా పరుగులు తీశారు. భైంసా, కుంటాల, లోకేశ్వరం, కుబీర్, తానూర్ మండలాల పరిధిలో ఉదయం నుంచే ఈ పరిస్థితి కనిపించింది. ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, లారీ యజమానులు తమ వాహనాలను నింపుకునేందుకు పెట్రోల్ బంకుల వద్ద పెద్ద సంఖ్యలో క్యూ కట్టారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం కలగడమే కాకుండా, బంకుల వద్ద తోపులాటలు చోటుచేసుకున్నాయి. కొన్ని బంకుల్లో నిల్వలు త్వరగా అయిపోవడంతో నిర్వాహకులు 'నో స్టాక్' బోర్డులు ఏర్పాటు చేశారు. దీనిని చూసిన వాహనదారులు మరింత ఆందోళనకు గురై, ఎక్కడ పెట్రోల్, డీజిల్ లభిస్తుందోనని ఊరురా తిరిగారు. సోషల్ మీడియాలో వచ్చే అవాస్తవ ప్రచారాలను నమ్మి వాహనదారులు ఇబ్బందులు పడ్డారని స్థానికులు పేర్కొంటున్నారు. ఏదైనా అత్యవసరమైతే తప్ప ఇలా హడావిడి పడాల్సిన అవసరం లేదని, ఇంధన సరఫరా యథావిధిగానే ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఆదిలాబాద్‌లో 'కళా అకాడమీ' ప్రారంభం

**యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు**
**టీచర్స్ కాలనీలో నూతన శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.**
**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ మార్కెటింగ్ వంటి ఆధునిక కోర్సుల్లో శిక్షణ.**
**యువతలో నైపుణ్యాలను వెలికితీసి, ఉపాధి మార్గాలను సుగమం చేసేందుకు ప్రత్యేక చొరవ**



ఆదిలాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం) గురువారం స్థానిక టీచర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కళా అకాడమీ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ అకాడమీలో గ్రాఫిక్ డిజైనింగ్, డిజిటల్ మార్కెటింగ్, వీడియో ఎడిటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారని నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్థానిక ప్రతిభను వెలికితీసేందుకు, యువతలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఇటువంటి శిక్షణా కేంద్రాల అవసరం ఎంతైనా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అకాడమీ నిర్వాహకుల చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రోషన్ కేంద్రే, గణేష్ కేంద్రే, వైష్ణవి, ఇతర ప్రముఖులు, ఫ్యాకల్టీలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగుల సంక్షేమ పథకాలను
# సమర్థవంతంగా అమలు చేయాలి



- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశం
- పెన్షన్లు, యూడీఐడీ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచన
- ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో దివ్యాంగులకు ఇబ్బందులు లేని వాతావరణం కల్పించాలి
- స్వయం సహాయక సంఘాల్లో చేర్చి ఆర్థిక చేయూత, స్వయం ఉపాధి పథకాలకు ప్రాధాన్యత

**ఆదిలాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

దివ్యాంగుల సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి దివ్యాంగుల కమిటీ సమావేశం నిర్వహించి, అజెండా అంశాలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని దివ్యాంగుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలనీ అధికారులను ఆదేశించారు. దివ్యాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న 4 శాతం రిజర్వేషన్లను అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో దివ్యాంగులకు అవసరమైన పింఛన్లు, యూడిఐటీ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని, అర్హులకు స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు, దుకాణాల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో అడ్డంకులు లేని వాతావరణాన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని దివ్యాంగులను స్వయం సహాయక సంఘాల్లో చేర్చి, వారికి సెర్ప్, మెప్మా ద్వారా ఆర్థిక చేయూతనివ్వాలని తెలిపారు. అంత్యోదయ కార్డుల జారీ, బస్సు, రైలు ప్రయాణ రాయితీలు, ఉపాధి హామీ పథకం పనుల్లో దివ్యాంగులకు కల్పించాల్సిన సౌకర్యాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మునిసిపల్ కమీషనర్ రాజు, జిల్లా ఎస్సీ సంక్షేమ అభివృద్ధి అధికారి సునీత, ఈడి మనోహర్, డిఏండబ్లుఓ కలీం, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, డిసిఎస్ఓ నందిని, మెప్మా డిఏంసి శ్రీనివాస్, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



- జన్నారం ఎస్ఐ ఉదరు కిరణ్ - జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సెలింగ్
- నేర ప్రవృత్తిని వీడి మంచి పౌరులుగా మారాలని సూచన
- శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు యంత్రాంగం నిరంతరం కట్టుబడి

**జన్నారం, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం):**

జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్ఐ ఉదరు కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఆయా షీటర్లకు భవిష్యత్తులో అనుసరించాల్సిన నియమ నిబంధనలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉదరు కిరణ్ మాట్లా డుతూ.. సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎటువంటి చర్యలనూ సహించేది లేదని హెచ్చరించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని, చట్టబద్ధమైన నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎవరైనా నేర కార్యకలాపాలకు పాల్పడితే, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నేర ప్రవృత్తిని వదిలిపెట్టి, మంచి పౌరులుగా మారి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని షీటర్లకు సూచించారు. జన్నారం మండల ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు యంత్రాంగం నిరంతరం కట్టుబడి ఉంటుందని ఎస్ఐ పేర్కొన్నారు.



## ‘మోదుగ మొగ్గలు’
# పుస్తకావిష్కరణ

**విద్యార్థుల సృజనను కొనియాడిన కలెక్టర్ రాజర్షి షా**

**తాంసి మండలం పొన్నారిలో విద్యార్థుల గేయ సంపుటి ఆవిష్కరణ**

**పుస్తక పఠనం అలవర్చుకుని రచయితలుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపు**

**తాంసి, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

ప్రతి విద్యార్థి పుస్తకపఠనం అలవర్చుకుని రచయితగా ఎదగాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. గురువారం తాంసి మండలం పొన్నారి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల రచించిన గేయాల సంపుటి ‘మోదుగ మొగ్గలు’ (పొన్నారి పిల్లల గేయాలు) పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల్లో అద్భుతమైన ప్రతిభ ఉంటుందని, వారి ఆలోచనలకు అక్షర రూపం ఇచ్చి ‘మోదుగ మొగ్గలు’ వంటి పుస్తకాలను తీసుకురావడం అభినందనీయామని కొనియాడారు. పుస్తకపఠనం వలన పిల్లల్లో ఊహాశక్తి, పఠనాసక్తి పెరుగుతాయన్నారు. నేటి డిజిటల్ యుగంలో పిల్లలు పుస్తక పఠనానికి దూరం కాకూడదని, బాధ్యతగా తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి సారించాలన్నారు. సరళమైన గేయాల ద్వారా భాషపై పట్టు సాధిస్తూ, ప్రతి విద్యార్థి ఒక రచయితగా ఎదగాలని ఆకాంక్షించారు. మారుమూల గ్రామంలోని విద్యార్థుల కోసం ఇలాంటి వినూత్న ప్రయత్నం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థుల చేత పుస్తకంలోని గేయాలను చదివించి వారి మేధాశక్తిని పరీక్షించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్, ఏంఈఓ శ్రీకాంత్, మండల నోడల్ అధికారి రాజాశంకర్, ప్రధానోద్యాయులు సుజాత, ఎఎంఓ లక్ష్మణ్, అసిస్టెంట్ ఆఏంఓ అజయ్ ఉపాధ్యాయులు సరిత, సర్పంచ్, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణితం పట్ల భయాన్ని వీడండి.. ‘ఫస్ట్ ఇన్ మ్యాథ్’తో ప్రతిభ చాటండి



- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- వికసిత భారత్ లక్ష్యంగా విద్యార్థుల్లో అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పెంపొందించాలని ఆకాంక్ష
- 1988 నుంచి ప్రాచుర్యంలో ఉన్న ‘ఫస్ట్ ఇన్ మ్యాథ్’తో గణితాన్ని ఆసక్తికరంగా, సులభంగా నేర్చుకునే అవకాశం
- కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా తార్కిక విశ్లేషణ, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంచుకోవాలని సూచన



**ఆదిలాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**

విద్యార్థుల్లో గణితం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి, వారిని అత్యుత్తమ సమస్యా పరిష్కర్తలుగా తీర్చిదిద్దేందుకు ‘ఫస్ట్ ఇన్ మ్యాథ్’ వంటి వినూత్న కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. వికసిత భారత్ లక్ష్యంగా విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, విమర్శనాత్మక ఆలోచన, తార్కిక విశ్లేషణ వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. 1988 నుంచి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ కార్యక్రమం ద్వారా గణితాన్ని సులభంగా, ఆసక్తికరంగా నేర్చుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రామోజీ ఫిలిం సిటీకి 'రౌడీ జనార్ధన'!

టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం రవి కిరణ్ కోలా దర్శకత్వంలో రూపొందుతున్న 'రౌడీ జనార్ధన' అనే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీలో హీరోగా నటిస్తున్నాడు. ఇందులో కీర్తి సురేష్ హీరోయిన్‌గా కనిపించనుండగా, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీ నుండి కొంతకాలం క్రితం ఓ గ్లింప్స్ వీడియోను విడుదల చేయగా, అది ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ చిన్న వీడియోతో ఈ సినిమాపై అంచనాలు కూడా తారాస్థాయికి చేరిపోయాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ చాలా వరకు పూర్తి అయింది.ఈ మూవీ యొక్క నెక్స్ట్ షెడ్యూల్‌ను మే చివరిలో రామోజీ ఫిలిం సిటీలో ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్ చాలా రోజులు ఉండనున్నట్లు సమాచారం. ఇందులో ఒక యాక్షన్ సన్నివేశంతో పాటు సాంగ్‌ను కూడా చిత్రీకరించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకునేలా రూపొందించినట్లు తెలుస్తుంది. అలాగే ఇందులో భారీ యాక్షన్ సన్నివేశాలు ఉండబోతున్నట్లు సమాచారం. ఇక విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'రౌడీ జనార్ధన'తో పాటు 'రణబాలి' చిత్రంలో కూడా నటిస్తున్నాడు. అలాగే శౌర్యవ్ దర్శకత్వంలో మరో మూవీకి కమిట్ అయ్యాడు.



## పెద్ది కోసం శ్రుతిహాసన్

ప్రత్యేకగీతం మినహా 'పెద్ది' సినిమా చిత్రీకరణ పూర్తయింది. ఇక ప్రత్యేకగీతం చిత్రీకరణకు రంగం సిద్ధమైంది. ఆ పాటలో ఆడిపాడనున్న కథానాయిక అన్వేషణ ఎట్టకేలకి పూర్తయింది. అగ్ర కథానాయిక శ్రుతిహాసన్ ఆ పాట కోసం రంగంలోకి దిగనున్నారు. మృణాల్ ఠాకూర్ మొదలుకొని పలువురు కథానాయికల పేర్లని చిత్రబృందం పరిశీలించింది. చివరికి శ్రుతిని ఖరారు చేసింది. ఈ నెల 26 నుంచే హైదరాబాద్ శివార్లలో తీర్చిదిద్దిన ప్రత్యేక సెట్‌లో పాటని చిత్రీకరించనున్నారు. శ్రుతిహాసన్ ప్రత్యేకగీతాల్లో ఆడిపాడటం కొత్తేమీ కాదు. ఇదివరకు 'ఆగడు' సినిమాలో 'జంక్షన్‌లో...' అంటూ మహేశ్‌బాబుతో కలిసి సందడి చేశారు. తెలుగులో ఆమె చేస్తున్న రెండో ప్రత్యేకగీతం 'పెద్ది' సినిమాలోనే. శ్రుతిహాసన్ ఇదివరకు రామ్‌చరణ్‌తో కలిసి 'ఎవడు' సినిమాలో నటించారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రామ్‌చరణ్, జాన్వీ కపూర్ జంటగా రూపొందుతున్న 'పెద్ది' సినిమా జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు.



## టాలీవుడ్ లేటెస్ట్ క్రష్

రితికా నాయక్, ఇప్పుడు టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్‌గా మారిపోయింది. తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ మరియు సహజమైన నటనతో అనతి కాలంలోనే కుర్రకారు ఫేవరెట్ క్రష్‌గా మారిన ఈ భామ, 2019లో 'ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్' విజేతగా నిలిచి గ్లామర్ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. విశ్వక్ సేన్ సరసన పక్కింటి అమ్మాయిలా మెప్పించిన రితికా, ఆ తర్వాత నాని నటించిన 'హాయ్ నాన్న'లో చిన్న పాత్రలో కనిపించినా తనదైన ముద్ర వేసింది. తాజాగా తేజ సజ్జా సరసన 'మిరాయ్' వంటి భారీ ఫాంటసీ చిత్రంలో అవకాశం దక్కించుకోవడంతో ఆమె కెరీర్ ఒక్కసారిగా మలుపు తిరిగింది.సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉండే రితికా, తరచూ కొత్త ఫోటో షూట్‌లను షేర్ చేస్తూ నెటిజన్లను కట్టిపడేస్తోంది. అటు సంప్రదాయబద్ధమైన చీరకట్టులోనూ, ఇటు మోడ్రన్ డ్రెస్‌లలోనూ గ్లామర్ ఒలకబోస్తూ తనలోని వైవిధ్యాన్ని చాటుకుంటోంది. ముఖ్యంగా ఆమె ముఖంలోని అమాయకత్వం, స్వచ్ఛమైన నవ్వు ఆమెకు పెద్ద అసెట్‌గా మారాయి. నచ్చిన హీరోలతో రొమాన్స్ చేసే అవకాశం వస్తే అస్సలు వదులుకోనని సరదాగా చెప్పే ఈ భామ, కేవలం అందం మాత్రమే కాకుండా అభినయ సామర్థ్యం కూడా పుష్కలంగా ఉన్న నటి. 'మిరాయ్' చిత్రానికి లభిస్తున్న భారీ స్పందన చూస్తుంటే, రాబోయే రోజుల్లో ఈ ఢిల్లీ సుందరి టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా ఎదగడం ఖాయమనిపిస్తోంది. మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో రితికా నాయక్ వెండితెరపై మరిన్ని అద్భుతాలు సృష్టించాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.



## టీయూసీఐ 140వ
# మే డే పోస్టర్ ఆవిష్కరణ

**లక్ష్మణచందా, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) ఆధ్వర్యంలో గురువారం నిర్మల్ జిల్లా, లక్ష్మణచాంద మండలం, వడ్యల్ గ్రామంలోని బీడీ ఫ్యాక్టరీలో 140వ మేడే పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా (టీయూసీఐ)జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గంగన్న మాట్లాడుతూ చికాగో నగరన చిందిన రక్తం కాలువలై ప్రవహించే నగరవీధుల్లో జెండాలేరుపెక్కినాయి. ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కావాలని పెట్టుబడిదారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన రోజే మేడే 1886 సంవత్సరంలో మే 01న శ్రామిక వర్గ కార్మిక వర్గ పోరాట దినంగా పాటించాలని కార్మిక నాయకుల త్యాగంతో రక్త తరపనతో ఎరుపెక్కిన జెండానే సుత్తి కొడవలి జెండా కార్మిక జెండా ఆ పోరాట ఫలితమే అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నేడు ఎనిమిది గంటల పని దినం అమలవుతుంది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న పని భారానికి పని గంటల పెంపునకు శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. భారతదేశంలో కూడా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో, పరిశ్రమల్లో షాపింగ్ మాల్స్, స్విగ్గి, జోమాటోలలో ఉద్యోగులకు ఇతర రంగాలలో పని చేస్తున్న శ్రమజీవులకు 10 గంటల పని చేయించుకో వచ్చు. కేంద్ర ప్రభుత్వం చేసింది శ్రమ దోపిడిని తీవ్రం చేసింది. వేతనాలు తగ్గింపు ఉద్యోగ భద్రత లేకపోవడం సామాజిక భద్రత ఏర్పడింది. మేడే స్ఫూర్తికి విఘాతం కలుగుతుంది. దేశాలలో ఉన్నటువంటి కార్మిక కర్షకుల జీవనోపాధిపై ఆర్థిక ఒత్తిడికి గురయ్యే విధంగా ఈ పాలకులు వ్యవహరిస్తున్నారని ఈ దృశ్చర్యలకు వ్యతిరేకంగా ఈ పాలకుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పని చేయాలని సామ్రాజ్యవాదం పాలిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మిక శక్తులు మేడే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగన్న, ఆశన్న, రవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో గోదావరిలోకి 'నీటి' ప్రవాహం

- కడెం ప్రాజెక్టు గేట్లపై రైతుల్లో అయోమయం
- ప్రాజెక్టు గేట్ల పరిశీలన, కాలువల మరమ్మతుల కోసమే నీటిని విడుదల చేస్తున్నామంటున్న అధికారులు
- ఎండలు మండుతున్న వేళ, నీటి వృథాపై రైతుల ప్రశ్న
- యాసంగి పంటలకు ఇబ్బందులు కలగవా?
- ప్రస్తుతం 682.7 అడుగుల వద్ద నీటిమట్టం
- 500 నుంచి 600 క్యూసెక్కుల నీరు దిగువకు..



**కడెం, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం):**
నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు వద్ద ప్రస్తుతం వింత పరిస్థితి నెలకొంది. వేసవి కాలం కావడంతో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. ఇటువంటి సమయంలో ప్రాజెక్టు గేట్లను ఎత్తి, నీటిని గోదావరిలోకి విడుదల చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ చర్యపై అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, అధికారులు మాత్రం దీనిని 'నిర్వహణ'లో భాగంగానే సమర్థించుకుంటున్నారు. ప్రాజెక్టు గేట్ల పనితీరును పరిశీలించడం మరియు రాబోయే వర్షాకాలం కోసం కాలువల మరమ్మతులు చేపట్టడం కోసమే నీటిని విడుదల చేయాల్సి వచ్చిందని ఇరిగేషన్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం ఎక్కువగా ఉన్నందున, మరమ్మతులు చేపట్టేందుకు వీలుగా గేట్లను కొంతమేర ఎత్తినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టు నుంచి సుమారు 500 నుంచి 600 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న గోదావరిలోకి పంపిస్తున్నట్లు వారు వెల్లడించారు. అయితే, అధికారుల తీరుపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. యాసంగి పంట కాలం ప్రారంభమయ్యే నాటికి ప్రాజెక్టులో 700 అడుగుల మేర నీటిని నిల్వ ఉంచామని, ఇప్పుడు వేసవిలో ఇలా నీటిని వదలడం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయని వారు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కడెం ప్రాజెక్టు పరిధిలోని 28వ ఉప కాలువ వరకు సుమారు 25 వేల ఎకరాలకు మాత్రమే నీటిని విడుదల చేసిన విషయాన్ని రైతులు గుర్తు చేస్తున్నారు. కుడి కాలువ ద్వారా చెరువులను నింపే పనులు జరుగుతున్న తరుణంలో, గేట్లు ఎత్తి నీటిని దిగువకు పంపడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం 682.7 అడుగుల వద్ద ఉంది. ప్రధాన కాలువ బెడ్ లెవల్ కంటే ఏడు అడుగుల ఎత్తులో నీరు ఉన్నప్పటికీ, నిర్వహణ పనుల కోసం నీటి నిల్వను తగ్గించక తప్పడం లేదని అధికారులు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ, అన్నదాతలు తమ పంటల కోసం నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరుతుంటే, ప్రాజెక్టుల నిర్వహణ కోసం నీటిని విడుదల చేయడం అధికారులకు తప్పనిసరిగా మారింది. ఏప్రిల్ వేసవి ఎండల్లో ఈ నీటి విడుదలపై రైతులు ఒక కన్నేసి ఉంచారు.

## ఆదిలాబాద్ సబ్ రిజిస్ట్రార్
# కార్యాలయంలో విజిలెన్స్ తనిఖీలు

- కరీంనగర్ ఎస్పీ ఆదేశాలతో కార్యాలయంలో విజిలెన్స్ సోదాలు
- రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తొమ్మిది మంది బృందం
- తనిఖీల నేపథ్యంలో పట్టణంలో దుకాణాలు మూసివేసిన డాక్యుమెంట్ రైటర్లు
- ఎలాంటి అనుమానాస్పద దస్త్రాలు లభించలేదని అధికారుల స్పష్టీకరణ



**ఆదిలాబాద్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎన్ ఫోర్స్ మెంట్ అండ్ విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కరీంనగర్ ఎన్ ఫోర్స్ మెంట్ అండ్ విజిలెన్స్ ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు తొమ్మిది మందితో కూడిన బృందం కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. దస్త్రాలను స్వాధీనం చేసుకుని వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పలు డాక్యుమెంట్ రైటర్ల దుకాణాల్లో ఉన్న దస్త్రాలను కూడా కార్యాలయనికి తీసుకువచ్చి వాటిని సైతం సరి చూశారు. ప్రతి సంవత్సరం నిర్వహించే తనిఖీల్లో భాగంగానే కార్యాలయాన్ని సందర్శించినట్టు అధికారుల బృందం తెలిపింది. రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు జరుగుతున్నయన్న విషయం తెలుసుకున్న పలువురు డాక్యుమెంట్ రైటర్లు వారి దుకాణాలను మూసి వేశారు. తనిఖీలో ఎలాంటి అనుమానం కలిగించే దస్త్రాలు లభించలేదని అదికారులు చెప్పారు. ఈ దాడిలో ఐఓపీ అనిల్ కుమార్, తహశీల్దార్ దినేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వరప్రసాద్, రవీందర్, ప్రశాంత్ రావు తదితరులున్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల
# బెనిఫిట్స్ విడుదల చేయాలి

**తాండూర్, ఏప్రిల్ 23 (ప్రభాత సమాచారం)**
రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులందరికీ 2024 ఏప్రిల్ నుంచి వారి బెనిఫిట్స్ వెంటనే ఏక మొత్తంగా విడుదల చేయాలని తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీఆర్ఈఏ) సంఘం అధ్యక్షుడు లింగయ్య డిమాండ్ చేశారు. తాండూరు మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంఘం కార్యదర్శి నర్సయ్య, ఆర్థిక కార్యదర్శి జగన్మోహన్ చారి, ముఖ్య సలహాదారులు ఆక్కపెల్లి బాపు, వైకుంఠం, బాద్యులతో కలిసి చేపట్టారు. ఈసందర్భంగా ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయులైన మాసాడి శ్రీరాములు, గట్టు శ్రీహరి, ముద్దు రాంబాబు, ఇందూరి ఆశన్నకు సభ్యత్వము అందించారు. నమోదు అనంతరం అధ్యక్షుడు సాధు లింగయ్య మాట్లాడుతూ పీఆర్సీనీ వెంటనే అమలు చేయాలని, బకాయి ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.






- ప్లాస్టిక్ కట్టడి ఎలా...?
- విచ్చల విడిగా కవర్లు, వస్తువులు వినియోగం
- నియంత్రించడంలో మున్సిపాలిటీల నిర్లక్ష్యం
- వ్యాపారులకు అవగాహన కల్పించే యోచన
- మారకుంటే నేరుగా చర్యలకు శ్రీకారం
- గతంలో తనిఖీ అధికారులపై దాడుల సంఘటనలు

**(ప్రభాత సమాచారం, మంచిర్యాల ప్రతినిధి)**
మంచిర్యాల నగరంతోపాటు జిల్లాలోని లక్షెట్టిపేట, క్యాతన్‌పల్లి, మందమర్రి, చెన్నూరు, బెల్లంపల్లి మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వినియోగం జరుగుతోంది. ప్లాస్టిక్ కవర్లు, వస్తువులను వ్యాపారులు విచ్చ లవిడిగా విక్రయిస్తుండగా, వినియోగదారులు సైతం వాటిని విరివిగా వాడుతున్నారు. మంచిర్యాల నగర పాలక సంస్థ పరిధిలో ప్రతీ రోజు చెత్త సేకరణలో సగానికంటే ఎక్కువ ప్లాస్టిక్ వస్తువులే లభిస్తున్నాయి. ప్లాస్టిక్ వాడకం ద్వారా అనేక ఆరోగ్యపరమైన సమస్యలు వస్తున్నాయని ప్రజలకు తెలినప్పటికీ అనివా ర్యంగా ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్‌తో తయారు చేసిన వస్తువులను వాడుతున్నారు. తద్వారా ప్రజలు క్యాన్సర్‌తో పాటు పలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడాల్సి వస్తోంది.

**నిబంధనలకు విరుద్ధంగా...**
మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంచిర్యాల, నస్పూర్, శ్రీరాంపూర్‌లలో పదుల సంఖ్యలో హోల్ సేల్ ప్లాస్టిక్ విక్రయషాపులు ఉన్నాయి. వాటి నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 120 మైక్రాన్ల మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను మాత్రమే విక్రయించాలి. కానీ కొందరు వ్యాపారులు 120 మైక్రాన్ల మందం ఉన్నట్లు నకిలీ ముద్రను వేసి మరీ కవర్లు యథేచ్ఛగా విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరి కొందరు బల్దియా సిబ్బంది, రాజకీయ నేతల అండదండలతో ప్లాస్టిక్ విక్రయాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇలా ప్రతీ రోజు మంచిర్యాల నగరం నుంచి దాదాపు వంద టన్నుల ప్లాస్టిక్ విక్రయాలు జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు విమర్శలు వస్తున్నాయి.

**పట్టించుకోని అధికారులు....**
మంచిర్యాల నగరంలోని మార్కెట్ రోడ్, స్టేషన్ రోడ్, శ్రీనివాస టాకీస్ రోడ్డులో ఉన్న హోల్‌సేల్ షా పులలో పెద్దమొత్తంలో ప్లాస్టిక్ విక్రయాలు జరుగుతున్నాయి. ఇక్కడి నుంచి గ్రామీణ ప్రాంతాలతో పాటు బార్లు, రెస్టారెంట్లు, మటన్ షాపులు, చికెన్ షాపులు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కూరగాయల విక్రయ వ్యాపారులకు, కిరాణ షాపులకు సప్లయి అవుతున్నాయి. అడ్డగోలుగా ప్లాస్టిక్ దందా జరుగుతున్నా ఏ అధికారి కన్నెత్తి చూడక పోవడంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొంతమంది బల్దియా సిబ్బంది ఆయా హోల్‌సేల్ దుకాణాల్లో మామూళ్లు వసూలు చేస్తున్నారన్న అభియోగాలు సైతం ఉన్నాయి. సింగిల్ యూజ్ బ్యాగులు వాడాలని సిబ్బంది అవగాహన కల్పించకపోవడంతో ప్లాస్టిక్ వాడకం విచ్చలవిడిగా మారింది. గతంలో జిల్లా వ్యాప్తంగా ప్లాస్టిక్ నిశేధం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టేవారు. దుకాణాలలో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ, భారీగా ఫైన్‌లు వేయడం ద్వారా ప్లాస్టిక్ వాడకంపై ఉక్కుపాదం మోపేవారు. దీంతో అపట్లో కొంత మేరకు నియంత్రణ జరిగింది. అయితే అప్పటి అధికారులు, సిబ్బందికి బదిలీలు కావడంతో తనిఖీలు నిలిచిపోయాయి. దీంతో పరిస్థితి ఎప్పటిలాగే తయారైంది.

**సానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై వ్యాపారి దాడి..**
ప్లాస్టిక్ తనిఖీల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఓ హోల్‌సేల్ షాపునకు వెళ్లిన మున్సిపల్ అధికారిపై 2020 డిసెంబరు 7న చోటు చేసుకుంది. స్వచ్ఛ సర్వేక్షన్-2021లో భాగంగా స్థానిక శ్రీనివాస టాకీస్ రోడ్డు లోగల ఓ ప్లాస్టిక్ షాపులో అప్పటి సానిటర్ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్, జవాను కుంటాల రాజలింగుల నేతృత్వంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద మొత్తంలో ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు లభించడంతో కూపీ లాగిన సిబ్బంది షాపు వెనకాల ఉన్న మరో బిల్డింగులో మరింత స్టాకు ఉందని తెలుసుకున్నారు. దీంతో వారు అక్కడికి వెళ్లగాషాపు యజమాని సిబ్బందిని దుర్భాషలాడుతూ సానిటరీ ఇన్ స్పెక్టర్‌తో పాటు జవానునుపై భౌతికదాడికి పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా వ్యాపారి బూతులు తిడుతూ ఇద్దరిపై మళ్లీ దాడికి యత్నించాడు. దీంతో వెను దిరిగి నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి దాడికి పాల్పడ్డ వ్యాపారిపై ఫిర్యాదు చేశారు.